## తహాశీల్దార్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు

**తుగ్గలి, జనవరి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ రమాదేవి సమక్షంలో రెవెన్యూ సిబ్బంది నూ ్యఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు తహాశీల్దార్ రమాదేవికి పూలమాలలు వేసి పండ్లు, మిఠాయిలు అందచేసి కేక్‌ను కత్తిరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ రాముడు, జూనియర్ అసిస్టెంట్లు, విఆర్‌ఓలు కాశీరంగస్వామి, వెంకట్‌రాముడు, నాగేంద్ర, నవీద్ పటేల్, రెహామాన్, రంగన్న, సరస్వతితో పాటు విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన టిడిపి నాయకులు

**తుగ్గలి, జనవరి 2, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజును తుగ్గలి మండలం అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు రమేష్ హోటల్ యజమాని, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వర్ల శ్రీనివాసులు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెళ్ల సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్ర, రాతన మైరాముడు, ముక్కెళ్ల మునెప్ప, రాంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీనివాసులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కారం

:- సర్పంచ్ కురువ చాముండేశ్వరి

**హొళగుంద, జనవరి 2, ప్రభాతవార్త:** గ్రామసభల ద్వారా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతాయని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామసభలో తమ తమ కాలనీల్లో సమస్యలుంటే అర్జీల రూపంలో సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో ప్రధానంగా నీటిట్యాంకు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. సమ్మతగేరి చెరువు నుండి నేరుగా నీరు వస్తున్నాయని ఎస్ఎస్‌ట్యాంకు లేకపోవడంతో రాత్రి సమయాల్లో నీరు వస్తున్నాయని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముందస్తు వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఎస్ఎస్‌ట్యాంకు ఏర్పాటు చేయాలని విన్నవించారు. అలాగే గ్రామస్తులు కూడా చెత్తచెదారం బయట వేకుండ పంచాయతీ సిబ్బందికి అందచేయాలని సూచించారు. అలాగే ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో మాదిగ,మాదిగ ఉపకులాలకు న్యాయం..

**తుగ్గలి, జనవరి 2, ప్రభాతవార్త:** వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్, ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ అన్నారు. గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ ఆదేశాల మేరకు టిఎం రమేష్ మాదిగ కర్నూలు నగరంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐఏఎస్ రిటైర్డ్ అధికారిణి ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణపై సూచనల కమిటీ వారికి ఎస్‌సి రిజర్వేషన్లను 59ఉపకులాల వారికి దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఆద్వర్యంలో వినతిని అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎస్‌సి కులం వారికి అగ్రకులాల వారికి ఉన్న విద్య, ఉద్యోగ, ఆర్థిక తారతమ్యాలను తొలగించి సమసమాజ స్థాపనకై ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లను కల్పించడం జరిగిందన్నారు. కానీ అది కాలక్రమేన 15శాతం ఉన్న రిజర్వేషన్ ఫలాలను ఒక మాల వర్గం వారే అనుభవించడం వల్ల విద్య, ఉద్యోగం, ఆర్థిక రాజకీయ రంగాల్లో వారే ముందంజలో ఉండి మిగిలిన ఎస్‌సి కులంలో ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాల వారు వెనుకంజలో ఉన్నారన్నారు. ఎస్‌సి 509కులాల్లో ఉన్న వారందరికి సమాన అవకాశాలతో పాటు వర్గీకరణ ఫలాలు అందాలంటే ఎస్‌సిలను ఏబిసిడిలుగా విభజన నిష్పత్తిని బట్టి వర్గీకరణ చేసినప్పుడే ఆయా కులాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎస్ నాయకులు రామాంజనేయులు, ఏసోబు, రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో రైతులకు ఎంతోమేలు

**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), జనవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులతో రైతులకు ఎంతోమేలు కలుగుతుందని, తప్పకుండా వినియోగించుకోవాలని తహాశీల్దార్ సల్కాపురం రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా రైతుల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. త్వరలోనే అధికారులు రైతుల పొలాల వద్దకు వెళ్ళి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని డిటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిలు గురురాజారావు, సరస్వతి, విఆర్‌ఓ ఆనందు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మాధవరం ఎస్‌ఐకు ఘనసన్మానం

**మాధవరం(మంత్రాలయం), జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న పోలిస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌ను రచ్చుమర్రి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన పోలివీరేష్, పోలిశివ, సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటరాముడుతో పాటు సుమారు 15మంది నాయకులు ఎఐస్‌ను దుశ్శాలువా, పూలమాతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు ఎస్‌ఐ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జప్ప, తిమ్మప్ప, అయ్యన్న పోలిస్ సిబ్బంది వీరేష్, వీరాంజినేయులు, రామకృష్ణ, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

-తహాశీల్దార్



**బండిఆత్మకూరు, జనవరి 2, ప్రభాతవార్త:** భూ రీసర్వే సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు బండిఆత్మకూరు తహాశీల్దార్ పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని పార్నపల్లెలో రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా తహాశీల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల భూములు రీసర్వే చేయడం జరిగిందని అయితే రీ సర్వేలో భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు భూ సమస్యలుంటే ఈ రెడిన్యూసదస్సుల ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలన్నారు. ఇవే కాకుండా ఏమైనా సమస్యలుంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ దస్తగిరి, స్పెషల్ అఫీసర్ రహిమాన్, మండల సర్వేరు షాహినా పర్విన్, గ్రామ సర్వేరు రహిమాన్, విఆర్వో అబ్దుల్ కలాం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించలేని రెవిన్యూ సదస్సులు ఎందుకు

-రైతు సంఘం నాయకులు

**బండిఆత్మకూరు, జనవరి 2, ప్రభాతవార్త:** రైతుల సమస్యలు పరిష్కరించలేని గ్రామ రెవిన్యూ సదస్సులు ఎందుకని మండల రైతు సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి, రత్నమయ్య, రాజులు అన్నారు. ఈసందర్బంగా వారుమాట్లాడుతూ భూ సమస్యలు రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం కావడం లేదని వారన్నారు. రెవిన్యూ గ్రామ సభలో అర్జీలు ఇచ్చిన రైతుల భూ సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాలేదని నామ మాత్రంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రెవిన్యూ సదస్సులకు రైతులు రావడం లేదని వారన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అధికారులు వెంటనే పరిష్కరించాలని లేదంటే రైతులతో వచ్చి కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. అనంతరం పార్నపల్లె రెవిన్యూ సదస్సులో తహాశీల్దార్ పద్మావతికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రైతు సంఘం నాయకులు అందజేశారు.

# కోలుకోలేక వ్యక్తి మృతి



**చాగలమర్రి, జనవరి 2, ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన దూదేకుల సుబ్బరాయుడు (41) కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు విరాల మేరకు చింతలచెరువుకు చెందిన దూదేకుల సుబ్బరాయుడు తన కౌలుకు తీసుకున్న పొలంలోసాగుచేసిన మొక్కజొన్న పంట గత డిసెంబర్ 26న గడ్డిమందు పిచికారి చేస్తు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబీకులు స్థానిక కేరళ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాత పంచాయతీ ఆఫీస్‌లో ఆసుప్రతి నిర్వహణకు అవకాశం ఇవ్వాలి

ఆలూరు రూరల్, జనవరి2, ప్రభాతవార్త: మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి ఆసుపత్రిని పాత పంచాయతీ ఆఫీస్‌లో నిర్వహించుకునేలా అవకాశం ఇవ్వాలని గురువారం గ్రామ ప్రజలు పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో ఆసుపత్రి పాఠశాల ఆవరణంలోని ఒక గదిలో నిర్వహిస్తుండేవారని అది గ్రామస్తులందరూ దగ్గరగా ఉండడంతోపాటు గర్బిణీ స్త్రీలు, పిల్లలు వెళ్లి చూపించుకునేందుకు వీలుగా ఉండేదన్నారు. కాగా పాఠశాలను పడగొట్టి ఇటీవల కొత్త పాఠశాల నిర్మించడంతో అక్కడ ఆసుపత్రిని నిర్వహించుకునేందుకు అవకాశం లేకపోయిందన్నారు. అయితే ఈ ఆసుపత్రి ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు, గర్బిణీ స్త్రీలు, అనారోగ్యపాలైన పిల్లలు ఆసుపత్రిలో చూపించుకునేందుకు చాలా దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పాత గ్రామ పంచాయతీ ఆఫీస్ ఖాళీగా ఉండడంతో అందులో ఆసుపత్రి నిర్వహణకు అవకాశం ఇస్తే గ్రామస్తులందరికి దగ్గరగా ఉంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, ఖాదర్ బాషా, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ విశ్వేశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

**వెలుగోడు, జనవరి 2, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగించేది యునైటెడ్ టీచర్స్ పెడరేషన్ అని అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, జాకీర్ ఉశేన్‌లు పేర్కొన్నారు. గురువారం వెలుగోడు మండలం విద్యాశాఖాధికారి బ్రహ్మం నాయక్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయుల పెడరేషన్ 2025క్యాలెండర్, డైరీని మండల విద్యావనరుల కేంద్రంలో అవిష్కరించారు. అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జాకీర్ ఉశేన్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులుసమస్యలను చాల వరకు పరిష్కరించామని ఇతర సమస్యల పరిష్కారం కోసం కూడ తాము ఉద్యమం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అడిట్ కమిటీ సభ్యులు జై మహమ్మద్ రఫీ, కోశాధికారి సుబ్రమణ్యం నాయక్, అబ్దుల్ అజీజ్, ఎంఎండి రఫీ, అహమ్మద్ వుశేన్, రాజమ్మ, సభ్యులు రమణారెడ్డి, నటరాజరావు, పాపన్న, రమాదేవి, అదిలక్ష్మీ, కుమారి జ్యోతిప్రియ, అన్నపూర్ణ, శ్రీలేఖలు పాల్గొన్నారు. కాకినాడలో స్వర్ణోత్స వేడుక మహాభల కరపత్రాలు అవిస్కరించి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

## సొసైటి బ్యాంకు ఖాతాదారులకు ఈకెవైసీ తప్పనిసరి

**కొత్తపల్లె, జనవరి 2, ప్రభాతవార్త:** సొసైటి బ్యాంకు నందు ఖాతాకలిగిన రైతులందరు అయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రంలో ఈకెవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కె హేమలత రైతులకు సూచించారు. ఆమె గురువారం మండల వ్యవసాయశాఖ అధికారి కే మహేష్ అధ్వర్యంలో మండల కేంద్రం కొత్తపల్లి, నందికుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నందు కందిపంట సాగుచేసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు కందుల కొనుగోలు కొరకు ముందస్తుగా నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే మినుము, కంది పంటలో వచ్చే తెగులు వాటి యొక్క యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివకృష్ణ నాయక్, జాహిద్, మరియు అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## క్షుద్రపూజల కలకలం

**అవుకు, జనవరి2, ప్రభాతవార్త:** అవుకు మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి క్షుద్రపూజలు కలకలంరేపాయి. అవుకు మండల కేంద్ర శివార్లలో గల చిన్న చెరువు కట్ట సమీపంలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. ఈ ప్రదేశంలో నిత్యం స్థానికులు ఉదయం మరియు సాయంకాలం వాకింగ్‌కు అధిక సంఖ్యలో వెలుతుంటారు. కావునా క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రదేశంలో కుంకుమ, పసుపు, గుడ్లు, కొబ్బరి కాయలు వంటివి ఉపయోగించి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించారు.

## కెఇ కుటుంబం హాయంలోనే అభివృద్ధి-మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**వెల్దుర్తి, జనవరి2, ప్రభాతవార్త:** కెఇ కుటుంబం హాయంలోనే పత్తికొండ నియోజకవర్గంలోని 5 మండలాల అభివృద్ధి జరిగిందని మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తన స్వగృహంలో గురువారం ఆయన తెదేపా మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్బంగా యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు పత్తికొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు వెల్దుర్తి మండలంపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేయించారు. గత తెదేపా ప్రభుత్వంలో పెద్దాయన కెఇ క్రిష్ణమూర్తి డిప్యూటీ సిఎం హోదాలో ఉన్న సమయంలో వెల్దుర్తిలో త్రాగునీటి సమస్య ఉందని గ్రహించి పరిష్కారానికై రూ.2 కోట్ల నిధులు తెప్పించి త్రాగునీటి సమస్య పరిష్కరించారన్నారు. మహత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల ఏర్పాటు పెద్దాయన చలవే అన్నారు. నేడు వందలాది మంది విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కెఇ ప్రభాకర హాయంలో సైతం మండల అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌తో నాయకులు సూదేపల్లి జయరాముడు, సిద్దనగట్టు వెంకటేశ్వర్లు, సర్పరాజపురం క్రిష్టుడు, రత్నాపల్లి ఆనంద్, రాజునాయక్, బింగిదొడ్డి రమణ, వడ్డె వెంకటేశ్వర్లు, గోవర్ధనగిరి గోపాల్, మనోహర్, రామళ్లకోట రమణ, నాయకంటి గిడ్డయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల అభివృద్ధి కోసం కృషి

**పత్తికొండ, జనవరి 2, ప్రభాతవార్త:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ సంఘం ఎప్పుడు న్యాయవాదుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఐఏఎల్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణయ్య అన్నారు. గురువారం ఐఏఎల్ డైరీని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందర ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎన్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం నెలకు రూ.10వేలు స్టైఫండ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగస్వామి, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడు, సత్యనారాయణ, పంపాపతి, నాగభూషణ్‌రెడ్డి, నాగేష్, నారాయణస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, సుధా కృష్ణప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి భారీగా తరలి రండి

**వెల్దుర్తి, జనవరి2, ప్రభాతవార్త:** విజయవాడలో ఈనెల 5న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైందర శంఖారావానికి భారీగా తరలి రావాలని పాండురంగస్వామి పీఠాధిపతి ఎల్లప్పస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా స్వామి మాట్లాడుతూ జనవిరి5న 12 గంటలకు గన్నవరం వద్ద కేసరపల్లి, విజయవాడలో భారీ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు 10 లక్షల మంది వస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఆధ్యాత్మిక గురువులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు వస్తున్నారన్నారు. దేవాలయాల పరిరక్షణకై ఈ శంఖారావం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బలిజ శ్రీరాములు ,వి.యం. హరిసింహానాయుడు, వైద్యం రామానాయుడు, నారా నరసింహరావు, హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కల్వటాల గ్రామంలో రెవెన్యూ ర్యాలీ



**కొలిమిగుండ్ల, జనవరి2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామంలో గురువారం తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టుకు సంబంధించి మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్, గ్రామ పెద్దల సమక్షంలో ర్యాలీ మరియు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రసాదరెడ్డి, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్ కామిని కృష్ణరంగారెడ్డి, కామిని ప్రతాప్‌రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వటాల గ్రామంలో రామ్‌కో ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**కొలిమిగుండ్ల, జనవరి2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామంలో గురువారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన దిశగా ప్రచార కార్యక్రమంలో భాగంగా రామ్‌కో సిమెంట్ యాజమాన్యం వారు ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కల్వటాలలోని సచివాలయంలో డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఈ సందర్బంగా రోగులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జీఎం అజ్మల్ అహమ్మద్, మైన్స్ బీఎం నాయుడు, నరేష్, డాక్టర్ శశిధర్, రామ్‌కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**కొలిమిగుండ్ల, జనవరి2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో పేకాటాడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు గ్రామంలో పేకాటాడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.7వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు సీఐ తెలియజేశారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషి

గోనెగండ్ల జనవరి 2 ప్రభాతవార్త : గ్రామంలో నెల కొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఈవోఆర్‌డీ అనంతశయన, గోనెగండ్ల పంచాయతీ కార్యదర్శి సతీష్, అలువాల పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్‌డీ అనంతశయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఏపనులు చేపట్టాల అనే విషయంపై గ్రామ వార్డు సభ్యులు తో మాట్లాడి పనులు నిర్ణయించాలని కోరారు. అలాగే గ్రామంలోఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆసమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గోనెగండ్ల గ్రామం లో నాలుగు రోజులకు ఒక్క సారి కోళాయిలకు నీరు వస్తుందని దీంతో గ్రామప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున నీరు రోజు మార్చి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో ని ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. గ్రామాభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని గ్రామస్థులు కోరారు. ఇందుకు స్పందించిన అధికారులు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, పలు వార్డుల సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్టీయూ ఆధ్వర్యంలో పదో తరగతి స్టడీ మెటీరియల్ విడుదల

కౌతాళం, జనవరి02, ప్రభాతవార్త; రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాల్వి ప్రధానోపాధ్యాయులు సారథిశర్మ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు చాలా ఉపయోగ పడుతుందన్నరు. కేవలం రూ.35కే ఈ మెటీరియల్ లభిస్తుందన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాన్ని చదివి ఉత్తీర్ణులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి రామచంద్ర, తిమ్మన్న, తిక్కన్న, నాగమద్దయ్య, రంగస్వామి, భగీరథి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి చెందాలంటే అన్నివర్గాల ప్రజల సహకారం కావాలి

**ఉయ్యాలవాడ, జనవరి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నిగ్రామాలు అన్ని అభివృద్ధి చెందాలంటే గ్రామాల్లో ఉన్నటువంటి అన్నివర్గాల పార్టీ నాయకులు ప్రజలు అందరు కలిసి గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేయాలని ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు అన్నారు. గ్రామాలు బాగుంటే దేశం బాగుటుందని జాతిపిత మహాత్మగాంధీ అన్నారు. కొన్ని గ్రామాల్లో రోడ్లు లేక ఇళ్ళలోని మురికినీరు బయటకు వచ్చి ముసలివారు పిల్లలు అనారోగ్యపాలవుతున్నారు. వీటన్నింటిని ఇంతటితో అగిలేఉండాలంటే మన ఊరిలో రోడ్లు తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ఇంటి ముందుకు రోడ్లు వచ్చాయి కాబట్టి ప్రతిఒక్కరు సహకరించి మీ గ్రామాలను మీరే అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, ఏపీఓ రవిప్రకాష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా బీరవోలు ఎంపిక




**రుద్రవరం, జనవరి 2, ప్రభాతవార్త:** రుద్రవరం మండలంలోని బీరవోలు గ్రామాన్ని రీ సర్వే ఫైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని డివిజనల్ సర్వేయర్ వెంకట చెన్నయ్య అన్నారు. గురువారం రీ సర్వేపై ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సర్వేనంబర్ల వారిగా భూమిని సర్వేచేయడం ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని గ్రామాలను రీ సర్వేచేయడం జరిగిందన్నారు మిగిలిన గ్రామాలను ఈ సర్వేలో చేస్తామన్నారు. ఈర్యాలీలో మండల సర్వేయర్ వెంకటరమణ, తెలుగుదేశం నాయకుడు పుల్లగూర లక్ష్మీకాంత్‌యాదవ్, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి శ్రమిస్తున్న ఉపాధ్యాయులు



**దేవనకొండ, జనవరి 2, ప్రభాతవార్త:** విద్యార్థుల అభ్యున్నతి కొరకు ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తున్నారని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2025 నూతన క్యాలెండర్‌ను సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జి రోషన్నలు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతతో పనిచేస్తుందని ఈ రెండు నిబంధనలు రెండు కళ్ళలాంటివన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన వారని, నిరుపేద విద్యార్థులే పాఠశాలకు వస్తున్నారన్నారు. అటువంటి వారికి వృత్తి పట్ల అంకితభావం, సామాజిక స్పృహ కలిగి బోధన చేయుచున్నారన్నారు. విద్యారంగ సమస్యలపై అన్ని ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జి రోషన్న, పంచాయతీ కార్యదర్శి తలారి రాముడు, నాయకులు చిన్నవెంకప్ప, తిమ్మప్ప, రాము, పరమేష్‌లు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసును చేధించిన పోలీసులు



**పత్తికొండ, జనవరి 2, ప్రభాతవార్త:** పట్టణంలోని రామకృష్ణారెడ్డినగర్‌లో గత నెల 29న రాంపల్లి కస్తూరి మహిళ మిస్సింగ్ కావడంతో పోలీసులు మూడురోజుల్లో మిస్సయిన మహిళను క్షేమంగా పట్టుకుని గురువారం తల్లిదండ్రులకు అప్పగించారు. పత్తికొండ టౌన్ సిఐ జయన్న ఆద్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి మహిళను వెతికి పట్టుకున్నారు.

## కాంట్రాక్టు ప్రాతిపదికన స్టాప్ నర్సు ఉద్యోగాల భర్తీ

**కర్నూలు హాస్పిటల్, జనవరి 2, ప్రభాతవార్త:** ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం కడప జోన్-4 వారి పరిధిలో 150 స్టాప్ నర్సు ఉద్యోగాలను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారులు పేర్కొన్నారు. వివరాలకు హెచ్‌టిటిపి//సిఎఫ్‌డబ్ల్యు.ఏపీ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ నందు ఉంచడమైంది. అభ్యర్థులు దరఖాస్తులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని భర్తీచేసిన ధరఖాస్తులతో పాటు నిర్దేశించిన ధరఖాస్తు రుసుం మరియు సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి 03-01-2025 నుండి 17-01-2025 సాయంత్రం 5 గంటలలోపు ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం కడప నందు అందజేయాల్సిందిగా కోరారు. గడువు తరువాత వచ్చిన ధరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు.

## చదువుకు పేదరికం అడ్డుకాదు




**కర్నూలు మున్సిపల్, జనవరి 2, ప్రభాతవార్త:** చదువుకు పేదరికం అడ్డుకాదని ప్రతిఒక్కరు బాగ చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కర్నూలు రీజియన్ మేనేజర్ టి శ్రీనివాసులు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం బి క్యాంపు ఆర్‌అండ్ బి క్వార్టర్స్ నందు సమగ్ర శిక్ష సహకారంతో నిర్వహిస్తున్న పూర్ పీపుల్స్ డెవలప్‌మెంట్ సోషల్ సర్వీసు సొసైటి ఆద్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోష్ అవశ్యవిద్యాలయం నందు పూర్వ విద్యార్థుల పూర్వ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు రీజియన్ మేనేజర్ టి శ్రీనివాసులు, ఏపీ గురుకుల పాఠశాల రిటైర్డు టీచర్ జేసీ నాథ్, ఏపీఎస్పీడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్రాంత లయన్ పి వెంకటేశ్వర్లు జిల్లా చైల్డ్ వేల్ఫేర్ కమిటీ సభ్యులు కె వెంకటరమణలు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ బాల్యంలో క్రమశిక్షణ అంకితభావం అలవర్చుకుంటే చదువుకు పేదరికం అడ్డుకావన్న విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమ చివరిలో అతిథులు పూర్వ విద్యార్థులకు మెమోంటోలు ప్రదానం చేశారు కార్య క్రమ నిర్వహణలో దోహదపడిన ఉమా మహేశ్వరీ, కేశవ, ఆదినారాయణ, రూపలను అతిథులు ప్రశంసించారు.

## వర్గీకరణతోనే మాదిగల బతుకులో మార్పు..!



**తుగ్గలి, జనవరి 2, ప్రభాతవార్త:** ఎస్‌సి వర్గీకరణ జరిగినప్పుడే మాదిగల బతుకులు మారుతాయని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వినర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సునాయన ఆడిటోరియంలో నిర్వహించిన ఎస్‌సి ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజు రంజన్ మిశ్రాను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఏపి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఊసురూటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు ఎస్‌సి కుల సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించిన వినతిని అందచేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఓట్ల కోసమే మాదిగలను వాడుకుంటూ వర్గీకరణ చేయకుండ మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఎస్‌సి వర్గీకరణ జరిగినప్పుడే మానవజాతి రత్నాలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పలువురు నాయకులు ఎస్‌సి వర్గీకరణను అడ్డుకోవడం మంచిది అగ్రకులాలకు చెందిన బిసిలు తాము కూడా ఎస్‌సి మాదిగ కులానికి చెందిన వారమంటూ గ్రామ సచివాలయాల్లో ఎస్‌సి సర్టిఫికేట్లు తెచ్చుకోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. అలాంటి సర్టిఫికేట్లను జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టండి

-ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం




**కర్నూలు విద్య, జనవరి 2, ప్రభాతవార్త:** కర్నూలు ఓర్వకల్లు దగ్గర గల విమానా శ్రయానికి ఉయ్యలవాడ నరసింహారెడ్డి పేరుపెట్టాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్‌రెడ్డి కోరారు. ఈసందర్భంగా మాదవినగర్‌లో పాణ్యం ఎమ్మెల్యేయ గౌరు చరితారెడ్డికి రెడ్డి సంక్షేమ సంఘ బృందం కలిసి వినతిపత్రం అందజేసినట్లు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ 2019లో ముఖ్యమంత్రి హోదాలో కరూ ్నలులో విమానాశ్రయ ప్రారంభోత్సవ సందర ్భంగా కర్నూలు పర్యటకు వచ్చిన నారా చంద్రబాబు నాయుడుకు బ్రిటీష్ వారిని ఎదిరించిన రాయలసీమ ముద్దుబిడ్డ ఉయ్యలవాడ నరసింహరెడ్డి పేరును కర్నూలు విమానాశ్రయానికి పెట్టాలని కోరడం జరిగిందన్నారు. విమానా శ్రయ పునః ప్రారంభోత్సవం చేసిన గత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉయ్యలవాడ నరసింహారెడ్డి పేరు పెడుతున్నామని స్వయంగా ప్రకటించిన సందర్భంలో రాయలసీమ ప్రజలు, దేశభక్తులు, ప్రజలందరు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. వినతిపత్రానికి స్పందించిన ఎమె ్మల్యే గౌరుచరితారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఉయ ్యలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టేలా కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం సంఘటన కార్యదర్శి టి ప్రతాపరెడ్డి, నగర అధ్యక్షులు రజనీకాంత్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గీతా మాధురి, వెంకటరామిరెడ్డి, రాజారెడ్డి,హరినాధ్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2025లో అందరికి మంచి జరగాలి..!



**హొళగుంద,జనవరి 2,ప్రభాతవార్త:** కొత్త ఏడాదైన 2025లో ప్రజలందరికి మంచి జరగాలని తెదేపా సీనియర్ నాయకులు గోవిందుగౌడ్,రాజేంద్రగౌడ్‌లు అన్నారు. గురువారం హొళగుందలోని గోవిందుగౌడ్ నివాసానికి గజ్జహల్లి గ్రామం నుండి జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,పూలమాల వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఏడాది ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహల్లి గ్రామ జనసేన నాయకులు హరూన్‌భాషా,షేక్షావలి,అలాంభాషా,వడ్డే బ్రహ్మయ్య,గిరిరాజు, హనుమంతు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభిమానం వెలకట్టలేనిది..!

:- వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి



**పెద్దకడుబూరు,జనవరి 2,ప్రభాతవార్త:** ఎలాంటి స్వార్థం లేకుండ తాము నమ్మిన పార్టీ కోసం తమ అభిమాన నాయకుల కష్టపడి పనిచేసే కార్యకర్తల అభిమానం వెలకట్టలేనిదని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి,మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డిలు అన్నారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ పెద్దకడుబూరు మండలంలో అన్ని గ్రామాల నుండి ఎన్నో వ్యవప్రయాసాలతో తమ ఇళ్ల దగ్గరికి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని పార్టీ అభివృద్ధి కొరకు మీవంతు కృషి చేస్తూ సహకారం అందించాలని కార్యకర్తలు ఇబ్బందుల్లో ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే తమవంతు సహాయ,సహకారాలు అందించి అండగా ఉంటామని తెలిపారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరింత బాగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు.

## మిట్టపల్లెలో గ్రామసభ

– రా ష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం – సర్పంచ్ తులసిరెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామంలో గురువారం మిట్టపల్లె, కాపులపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎడమకంటి తులసిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ తులసిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను అధికారులకు తెలియజేసి వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. అదే విధంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. అనంతరం పంచాయతీ సెక్రటరీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇంటి పన్నులు వసూళ్లు చేస్తున్నట్లు ప్రతిఒక్కరు ఇంటి పన్ను చెల్లించాలని అదే విధంగా గ్రామాన్ని ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మధు, వెల్ఫేర్ అసిస్టెంట్ వరప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేఖర్‌బాబు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌందర్య, ఏఎన్ఎం కె.రామసుబ్బమ్మ, ఆశావర్కర్ సుమలత, లైన్‌మెన్ ఉసేని, గ్రామ ప్రజలు నారపురెడ్డి, రామసుబ్బారెడ్డి, మహానందిరెడ్డి, సుబ్బారెడ్డి, గుండం వెంకటసుబ్బారెడ్డి, దండె కుళాయిరెడ్డి, యన్నం వెంకటసుబ్బారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి బిజెపి నాయకుడికి కేటాయించాలి..!

**హొళగుంద,జనవరి 2,ప్రభాతవార్త:** ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని బిజెపి నేషనల్ కౌన్సిలింగ్ మెంబర్ చిదానందకు కేటాయించాలని హొళగుంద బిజెపి మండల అధ్యక్షులు ఈడిగ సుధ డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఎస్‌సి,జనరల్ కావడంతో కూటమి ప్రభుత్వం బిజెపి పార్టీకి కేటాయించాలన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ రైతులు,ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేస్తున్న బిజెపి నేషనల్ కౌన్సిలింగ్ మెంబర్ చిదానందకు ఇస్తే మార్కెట్‌యార్డు అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చిదానందకు ఆలూరు ప్రాంతంలోని సమస్యలపై అవగాహన ఉందని అలాగే రైతు కుటుంబానికి చెందిన వారని అలాంటి వారికి అవకాశం ఇస్తే బాగుంటుందన్నారు. అలాగే 30ఏళ్లుగా బిజెపి పార్టీకి ఎనలేని సేవలందించారన్నారు. ఇలాంటి వారిని పార్టీ అధిష్టానం గుర్తించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

## అర్‌డబ్ల్యుయస్ అసోషియేషన్ నూతన సంవత్సర క్యాలెండరు అవిస్కరణ

**నంద్యాల,జనవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పట్టణంలో నంద్యాల జిల్లా అర్‌డబ్ల్యుయస్ ఇంజనీరింగు నూతన సంవత్సర క్యాలెండరును అశాఖ యస్‌ఈ మనోహరు అవిస్కరించారు. గరువారము ఉదయం నంద్యాల అర్‌డబ్ల్యుయస్ యస్‌ఈ కార్యాలయంలో జిల్లా అర్‌డబ్ల్యుయస్ ఇంజనీరింగు అధ్యక్షులు బివిమదుసూదన్ అద్వర్యంలో నూతన సంవత్ససర క్యాలెండరును యస్‌ఈ అవిస ్కరించారు.ఈసందర్భముగా యస్‌ఈ మనోహరు మాట్లాడుతూ ఈ ఏడాది మన శాఖకు ప్రభుత్వం కేటాయించిన పనులు చేయించడముతో రాష్టంలోనే మన జిల్లా ముందువరుసలో ఉండాలని అయన తన తోటి డిఈఈ ఎఈఈ, ఇతర సిబ్బందిని కోరారు.

## అండర్-19 ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్‌పోటీలకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా క్రీడాకారులు



**కర్నూలు హస్పిటల్, జనవరి 2, ప్రభాతవార్త:** ఈనెల 5వ తేది నుండి 8వ తేది వరకు జార్ఖండ్ రాష్టంలోని రాంచీలో జరగబోయే జాతీయస్థాయి అండర్-19 ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి సి హర్షవర్ధన్ తెలిపారు. బాలురు సి మహేంద్ర, ఎ వినోద్ కుమార్, కె హిమేశ్ రోహిత్‌రెడ్డి, టి పరుశురాం, ఎస్ వెంకటేష్, బిజి శివప్రసాద్,ఏ మహేష్‌కుమార్, బాలికలు ఆర్ సాయిప్రియ, ఎస్ మహాలక్ష్మీ, బి శ్రీగ్న, సి కృష్ణప్రియ, జి అర్చన, కె సాయి, నవ్యశ్రీ జాయితీస్థాయికి ఎన్నికైన క్రీడాకారులను డివిఈఓ పరమేశ్వర్‌రెడ్డి, కోచ్ మేనేజర్స్ నరసింహారాజు, రాము, చామంతి, సుబ్రమణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందిం.

## సంఘానికి మూలస్థంభాలు సంఘపెద్దలు



**మాధవరం(మంత్రాలయం),జనవరి 2,ప్రభాతవార్త:** క్రైస్తవ సమాజంలో క్రైస్తవ సంఘానికి సంఘపెద్దలు మూలస్థంభాల లాంటివారని మాధవరం సంఘకాపరి జాన్‌వెస్లీ అన్నారు. గురువారం గ్రామంలో ఉన్న సిఎస్ఐ (చర్చ్‌ఆఫ్ సౌత్ ఇండియా) చర్చిలో సంఘానికి నూతన సంఘపెద్దలను ఎన్నుకున్నారు. ఇందులో సెక్రటరీగా పండ్లన్న భూపతి,సంఘపెద్దలుగా తలమారి తిమోతి,మేకల తిమోతి,దుళ్ళయ్య వినోద్,పుట్టగడ్డ నతానియేలు,కన్నెప్ప పాలరాజు,బండారి జగదీష్‌లను సంఘ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.వీరు రెండు సంవత ్సరాలపాటు సంఘపెద్దలుగా కొనసాగుతారు.వీరిని సంఘకాపరి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

## సంక్రాంతి కానుకగా మధ్యంతర భృతి ప్రకటించాలి

– ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్



**గడివేముల, జనవరి02, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంక్రాంతి కానుకగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మానపాటి రవి, ఆవుల మునిస్వామి డిమాండ్ చేశారు. గురువారం గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మధ్యంతర భృతి, కరువుభత్యం గురించి చర్చిస్తారని ఎదురుచూసిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు వాటి గురించి ప్రస్తావించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తికి గురయ్యారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యిందని, ఇంతవరకు 12వ వేతన సవరణ సంఘానికి కమిషనర్‌ను నియమించలేదని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏల గురించి గానీ, ఆర్థిక బకాయిల గురించి గానీ ఆలోచించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగుల అసంతృప్తిని దృష్టిలో ఉంచుకుని సంక్రాంతి కానుకగా వేతన సవరణ సంఘానికి (పీఆర్‌సీ) కమిషనర్‌ను నియమించి, కమిషన్ నివేదిక సమర్పించేలోగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలైన పీఎఫ్ లోన్‌లు, ఏపీజీల్ లోన్‌లు, సరెండర్ లీవ్ బిల్లులను తక్షనమే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశరు. ఉద్యోగులకు మేలు చేస్తామంటున్న ప్రభుత్వ పెద్దలు ఇంతవరకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు కృపంచలేదని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కూడా సమాజంలో ఒక భాగమేనన్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని వారు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.మహబూబ్‌బాషా, ఎ.నాగన్న, జిల్లా మహిళా కార్యదర్శి యు.కవిత, గడివేముల మండలశాఖ అధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్.బాలస్వామి, ఏపీటీఎఫ్ నాయకులు ఎస్.శ్రీనివాసులు, సి.మారెన్న, పి.మల్లికార్జునయ్య, బి.రాంపుల్లారెడ్డి, చంద్రశేఖర ఆచారి, జి.వెంకటేశ్వర్లు, వి.సుబ్బరాయుడు, ఎస్.బాల వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల కృషిచేస్తుంది



**పగిడ్యాల, జనవరి 2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధా ్యయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం కృషిచేస్తుందనీ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి అన్నారు. గురువారం మండల విద్యాశాఖాధి కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ చేతులమీదుగా 2025 యుటిఎఫ్ క్యాలండరు, డైరీని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా యుటిఎప్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీసు విషయాలకు సంబంధించి అన్ని జీవోలు డైరీలోఉన్నాయన్నారు. జనవరి నెల 5,6,7వ తేదీలలో కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయాలనీ ఉపాధ్యాయులకు ముర్తుజావలి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమలో ముచ్చుమర్రి, ప్రాతకోట జెడ్పీపాఠశాలల ప్రధానోపాధ్యాయులు కౌశల్యాబాయి, సువర్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, రంగస్వామి, యుటిఎఫ్ నాయకులు మల్లికార్జున అబుకాశీం, వెంకటరాముడు, అసీఫ్, అనురాథ, హైమావతి, సుజాత, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు



**బనగానపల్లెరూరల్, జనవరి2, ప్రభాతవార్త:** 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక బీసీ గురెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు మండలంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బీసీ రాజారెడ్డి గత కొన్ని రోజులుగా బనగానపల్లె పట్టణంలో అందుబాటులో లేనందున గురువారం బనగానపల్లెకు చేరుకోవడంతో ప్రజలు, నాయకులు, అభిమానులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగానే బీసీ రాజారెడ్డిని శాలువలు, గజమాలలతో సత్కరించి కేక్‌కట్ చేయించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో వెలుగు నింపాలని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో జీవించాలని అలాగే రైతన్నలకు పాడిపంటలు సుఖసంతోషాలతో ఉండాలని బీసీ రాజారెడ్డి దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, సంగు శంకేశ్వరరెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, వెల్‌కమ్ అల్తాఫ్, టి.ఎస్.ఆర్.రెడ్డి, ఖాదర్, ఇస్మాయిల్‌ఖాన్, తలారి తిరుమలయ్య, భాస్కర్‌రెడ్డి, గుండం విజయనాగేశ్వరరెడ్డి, పెద్దఎత్తున తేదేపా నాయకులు, కార్యకర్తలు, బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడామైదానాన్ని ధ్వంసం చేస్తే సహించం

:- పనులను తక్షణమే ఆపాలి

:- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న



**పెద్దకడుబూరు,జనవరి 2,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్టంలో క్రీడల అభివృద్ధి కోసం క్రీడాపాలసీ ప్రకటించి జాతీయ క్రీడలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తుంటే మండల కేంద్రమైన పెద్దకడుబూరులో మాత్రం దీనికి భిన్నంగా అధికారులు,ప్రజాప్రతినిధులు వ్యవహరించడం సిగ్గుచేటని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న అనా ్నరు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గదుల నిర్మాణం పేరుతో విద్యార్థులు ఆడుకునే ప్లేగ్రౌండ్ మధ్యలో గుంతలు తవ్వి గదుల నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో క్రీడామైదానం ఉందని బావితరాల విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రీడామైదానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తక్షణమే రాజకీయాలు పక్కనపెట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గదుల నిర్మాణ పనులు ఆపి,గ్రౌండ్‌ను కబ్జా చేసే దురాలోచనను రాజకీయ నాయకులు,అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని పాఠశాల హెచ్ఎంకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మోజేష్,మూర్తి,ప్రభాకర్,విజయ్,సల్మాన్,తలారి రాజు,పవన్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## భాస్కరాపురంలో ముగిసిన ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**జూపాడుబంగ్లా,జనవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను పురష్కరించుకొని గత రెండురోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు గురువారం ముగిసాయి. ఏ.బి.యం.సంఘస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో 36 టీంలు పాల్గొనగా హోరాహోరీగా జరిగిన ఈ పోటీలలో మొదటి విజేతగా శకునాల టీమ్, రెండవ విజేతగా ప్రాతకోట టీమ్, మూడవ విజేతగా వడ్డేమాన్ టీమ్,నాలుగవ విజేతగా ఆర్.ఎస్.రంగాపురం టీములు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు రబ్బానీ గ్రూప్స్ బ్రర్స్ కౌన్సిలర్ జాకీర్‌హుశ్శేన్,వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ,ఉశేనయ్య, రెండవ బహుమతి రూ.20 వేలు గొల్ల గోవింద్, జయరాముడు,జయంత్ హాస్పటల్ అధినేత డాక్టర్.వినోద్ రూ.10 వేలు,పుల్లయ్య యాదవ్ రూ.5 వేలు, ఎ.బి.యం.సంఘస్తుల ఆధ్వర్యంలో దాతలు అందజేశారు.నిర్మల ఫాషన్స్ అధినేత విలేకరి స్వామన్న, సిపిఐ రాఆష్ట్ర నాయకులు రమేష్‌బాబు,పరిమళ ఆర్గనైజర్లుకు 40 మందికి టీ షర్టులు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, అయిదు మంది అధ్యాపకులు కలిసి రూ.50 ఏలు విలువ చేసే అంపిఫ్లిప్లేయర్‌ను ఎ.బిఇ.యం. చర్చికి బహుకరించారు. దాతలను సంఘ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు రాముడు, సుంకన్న, వెంకటరమణ, ఇంద్రుడు, రామకృష్ణ, యేసన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలి

:- సర్పంచ్ చలవాది రంగమ్మ



**హొళగుంద,జనవరి 2,ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,టిడిపి మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్యలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామసభలో వచ్చిన అర్జీలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. గ్రామంలోని సాగునీరు,సిసిరోడ్లు,డ్రైనేజీ సమస్యలు,పైప్‌లైన్ లీకేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గ్రామ పంచాయతీలో అక్రమ కొళాయిలు గతంలో వెతికితీశామని వారికి అర్జీలు ఇచ్చి నీటిపన్నులు చెల్లించాలని తెలియజేశారు. అదేవిధంగా ఇంటిపన్నులు కూడా సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సభకు కొంతమంది అధికారులు రాకపోవడంతో గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామసభలు ఎన్నిసార్లు ఎందుకు రావడం లేదనిప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు చిన్నమల్లయ ్య,శంకిరి,అబ్దుల్ రహిమాన్,సుభాన్, కూటమి నాయకులు ప్రసాద్,చిదానంద,బుడగ జంగాల రామాంజిని,సర్పంచ్ తనయుడు పంపాపతి,హనుమప్ప, వీరేష్,గ్రామస్తులు,సచివాలయ సిబ్బంది,మహిళా పోలీసులు,అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ..

:- రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**పెద్దకడుబూరు,జనవరి 2,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో గురువారం స్థానిక మోడల్ స్కూల్ నందు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న,మండల అధ్యక్షుడు ప్రశాంత్‌భూపాల్‌ల ఆద్వర్యంలో 2025 యుటిఎఫ్ నూతన డైరీని మండల విద్యాధికారులు సువర్ణసునియం,రామ్మూర్తిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని సూచించారు. అలాగే యుటిఎఫ్ నాయకులు కౌలన్న,ప్రశాంత్‌భూపాల్‌లు మాట్లాడుతూ యుటిఎఫ్ డైరీ,అధ్యాపక కార్యదర్శిని ఉద్యోగులు,ఉపాధ్యాయులకు ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తుందని సమస్యల పరిష్కారానికి దిక్సూచిలాంటిదన్నారు. ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించి అనేక విషయాలు వీటిలో పొందుపరిచామన్నారు. ఈ నెల 5,6,7,8వ తేదీల్లో కాకినాడలో జరిగే యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖన్న,మల్లికార్జున,అహ్మద్ హుసేన్,అశోక్,నిసార్‌భాషా,రాజు,విక్టోరియమ్మ,సునీత,విమలమ్మ,హేమ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు



**క్రిష్ణగిరి,జనవరి2,ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దా ర్ చంద్రశేఖర్ అన్నారు.గురువారం మండల పరిదిలోని టి.గోకులపాడు గ్రామంలో రెవెనూ ్య సదస్సు లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా పొలం తగ దాలున్న,పట్టాదారులు మరణించిన వారి వారసులు పేరిట పాసుపుస్తకాలు కోసం అప్లయ్ చేసుకోవచ్చునన్నారు.పొలం గట్టు దగ్గర సమస్యలు ఉన్న వారు అర్జీలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదికారులు,గామ రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు ఆద్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**ఆదోని,జనవరి 2,ప్రభాతవార్త:** పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆర్.జి నగర్ నందు గురువారం ప్రధానోపాధ్యాయులు టి.కే శ్రీనివాస్ చేతుల మీదుగా రాష్ట్రోపాధ్యాయ సంఘం తయారు చేసినటువంటి విద్యార్థి స్టడీ మెటీరియల్ ప్రభుత్వ హైస్కూల్‌లో చదివే పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అకాడమిక్ కమిటీమెంబర్ బి మహదేవప్ప,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి యంసి సుంకన్న,జిల్లా కార్యదర్శి గోపాల్,సీనియర్ నాయకులు ఎం నరసింహరెడ్డి,వీరప్ప,దాసన్న,భాస్కర్,యువ కార్యకర్తలు ప్రభన్న,వెంకటరాముడు,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ రద్దు చేయాలి



**ఆలూరు,జనవరి 2,ప్రభాతవార్త:** ఎస్‌సి వర్గీకరణను రద్దు చేయాలని మాలమహానాడు నాయకులు హెబ్బటం వన్నూరప్ప,కురుకుంద గోపాల్‌లు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్‌సి వర్గీకరణ చేయరాదని ఏకసభ్య కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ 341ప్రకారం సుప్రీంకోర్టు తీర్పును క్రిమిలేరు రద్దు చేయాలని,రాష్టంలో కులగణన చేసి జనాభా నిష్పత్తి ప్రకారం 23శాతం రిజర్వేషన్లు పెంచాలన్నారు. మాదాసి-మాదారి కురువ,బుడగ జంగాల వారిని ఎస్‌సి జాబితాలో నుండి తొలగించాలని వారికి రిజర్వేషన్స్ కల్పించకుండ ఉండాలని,రాష్టంలో దళితులపైన దాడులు అధికమయ్యాయని అన్నారు. ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసుల నమోదులపై అగ్రవర్ణాలు కౌంటర్ కేసులో పెట్టి దళితులను భయాందోళనకు గురి చేస్తున్నారని కావున ఎస్‌సి వర్గీకరణ చేయరాదని ఏకసభ్య కమీషన్ రాజీవ్ రంజన్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఈరన్న,బొజ్జప్ప,వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి శ్రమిస్తున్న ఉపాధ్యాయులు



**దేవనకొండ,జనవరి 2,ప్రభాతవార్త:** విద్యార్థుల అభ్యున్నతి కొరకు ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తున్నారని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ అన్నారు. గురువారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2025 నూతన క్యాలెండర్‌ను సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్,డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జి రోషన్నలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతతో పనిచేస్తుందని ఈ రెండు నిబంధనలు రెండు కళ్ళలాంటివన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన వారని,నిరుపేద విద్యార్థులే పాఠశాలకు వస్తున్నారన్నారు. అటువంటి వారికి వృత్తి పట్ల అంకితభావం,సామాజిక స్పృహ కలిగి బోధన చేయుచున్నారన్నారు. విద్యారంగ సమస్యలపై అన్ని ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జి రోషన్న,పంచాయతీ కార్యదర్శి తలారి రాముడు,నాయకులు చిన్నవెంకప్ప,తిమ్మప్ప,రాము,పరమేష్‌లు పాల్గొన్నారు.

## స్కూల్స్ అన్నింటికి పూలే చిత్రపటాలు-డోన్ యుటిఎఫ్

**డోన్,జనవరి2,ప్రభాతవార్త:** డోన్ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపట ఆవిష్కరణ సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి డోన్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి జస్టిస్ తంగమణి మేడం,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైమున్నిసా,యుటిఎఫ్ పూర్వ జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు గావించిన సావిత్రిబాయి 1831 జనవరి 3న మహారాష్ట్రలోని,సతారా జిల్లా,నయాగావ్‌లో జన్మించారన్నారు.ఆమె నిరక్షరాస్యులు.ఆమెకు ఉన్న అభిలాషతో భర్త ఆమెను విద్యావంతురాలిగా చేసి,ఉపాధ్యాయ శిక్షణ ఇచ్చి బాలిక పాఠశాలను ప్రారంభించారన్నారు.ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటాలను ఆవిష్కరించి ప్రధానోపాధ్యాయులందరికి జడ్జి చేతుల మీదుగా చంపిణీ చేశారు.అదేవిధంగా జడ్జి తంగమణి మేడంను శాలువ కప్పి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో డోన్ మండల యుటిఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మీనాయక్,ప్రధానకార్యదర్శి గోపాల్,డోన్ మండలంలోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుని దృష్టికి

**కర్నూలు హస్పిటల్, జనవరి 2, ప్రభాతవార్త:** డిపార్టుమెంట్‌లో ఎదురవుతున్న సమస్యలను ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ ్యక్షుడు వెంగల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు కోడుమూరు ఏపీఎన్జీవో ప్రసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. నూతన సంవత ్సరాన్ని పురస్కరించుకొని ఏపీఎన్జివో సెక్రటెరీ వలి, అసోసియేషన్ బేరర్స్ కలిసి వెంగల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిపార్టుమెంట్‌లో ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కర్నూలు సిటి ప్రసిడెంట్ కాశన్న, కోడుమూరు తాలూక ప్రసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, సెక్రెటరీ వలి, కృష్ణారెడ్డి, ప్రసన్న, రమేష్, వెంకటేశ్వర్లు, కనక లత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు.. ఉపాధ్యాయులకే మోసం..!?

: కోట్ల రూపాయాలు చీటిలపేరుతో కుచ్చుటోపి
: భూదందాలు, రియల్‌ఎస్టేట్, చీటిల వ్యాపారాల ముసుగులో ఉపాధ్యాయులు
: ఉపాధ్యాయుల తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్ది పేద రికంలో నలుగుతున్న విద్యార్థుల జీవితాలకు బాటలు వేయాల్సిన కొందరుఉపాధ్యాయులు రోజు రోజుకు మోసలకు, అక్రమాలకు భూకబ్జాలు, రియల్‌ఎస్టేట్, చీటిల వ్యాపారాలు కొనసాగిస్తూ తోటి ఉపాధ్యాయులకే కోట్ల రూపాయాలు కుచ్చుటోపి పెట్టిన సంఘటన అందరికి తెలిసిందే. అయితే మరో ఉపాధ్యాయుడు అతి త్వరలోనే ఐపి పెట్టేందుకు సిద్దమవుతున్నట్లు సమాచారం.

**ఆత్మకూరు, జనవరి02, ప్రభాతవార్త:** ఆత్మకూరు ప్రాంతంలో ఉపాధ్యాయుల పనితీరు, భూకబ్జాలు, దందాలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చీటిల వ్యాపారాలతో మోస పోతున్న ఉపాధ్యాయుల జీవితాలపై ప్రత్యేక కథనం.. చదువు చెప్పి గురువుగా ఆదర్శంగా నిలవాల్సిన కొందరు ఉపాధ్యాయులు పేరుకు మాత్రమే ఉపాధ్యాయవృత్తి చేసివి అని అక్రమ దందాలే అని చెప్పవచ్చు. పవిత్రమైన ఉపాధ్యాయవృత్తిలో ఉండి పది మందికి నీతులు చెపాల్సిన ఉపాధ్యాయులు ప్రవృత్తితో వివిధ రకల వ్యాపారాలు కొనసాగిస్తూ చివరకు వారికే వారే మోస పోతు న్నామని వాపోతున్నారు. అన్ని రకాల వ్యాపారాలలో చేతులు కలిపి ఉపాధ్యాయులను వివిధ రకల వ్యాపారాలు చేయకుండా విద్యాబోధనకు పరిమితం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఉపాధ్యాయులు చీటిల వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారనే విషయాలు పట్టణంలో చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఆత్మకూరు ప్రాంతంలో వివిధ వ్యాపార రంగాలలో బాగస్వాములుగా ఉంటూ బినామీల పేరులతో అక్రమ భూదందాలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చీటీల వ్యాపారాలు ఉంటూ చివరకు అక్రమ కేసులు ఉన్న చరిత్ర ఆత్మకూరు ప్రాంతానికి దక్కిందని చెప్పవచ్చు. వ్యాపారాలలో మునిగి తెలుతూ విద్యాబోధనకు దూరమవుతున్నారని కొంత మంది ఉపాధ్యాయులు వాపోతున్నారు. తరగతి గదులో ఉపాధ్యాయు లకు పాఠలు సరిగ్గా బోధించిన పాపాన పోలేదు. మరి కొంతమంది ఉపాధ్యాయులు చీటిల వ్యాపారం, రియల్‌ఎస్టేట్ వ్యాపారం ప్రవేట్ కోచింగ్ సెంటరులలో పనిచేయడం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేయడంతో పాటు రకరకల వ్యాపారాలతో బిజి బిజిగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్ ప్రభుత్వ పాఠశాలల గదులకే పరిమితమైయని చెప్పవచ్చు. అతి త్వరలోనే పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మరి కొన్ని పాఠశాలలో విద్యార్థులకు సరైన బోధన అందకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లల భవిష్యత్ ఏమి అవుతుందో అనే ఆలోచనలో పడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల తీరుపై ప్రత్యేక నిఘా ఉంచి పాఠశాలలను పర్యవేక్షణ చేయాలని పలు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**పరారిలో చీటిలు వేసే ఉపాధ్యాయులు... లబోదిబో మంటున్న బాధితులు...** ఆత్మకూరు ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కొందరు ఉపాధ్యాయులను నమ్మి తోటి ఉపాధ్యాయులు లక్షలో చీటిలో వ్యాపాం కొనసాగించారు. అయితే ఒక్కసారిగా చీటిలు వేసే ఉపాధ్యాయుడు పరారిలో ఉండడంతో తోటి ఉపాధ్యాయులు లబోదిబో మంటూ బాధితులు వాపోతున్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని ఓ గ్రామంలో ప్రాథామిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఏకంగా 98మందికి కుచ్చిటోపి పెట్టి పరారిలో ఉన్నట్లు సమాచారం.

**ఉపాధ్యాయ వృత్తిలో మాపై అక్రమ కేసులు ఉన్న ప్రశ్నించే వారు ఎవరు..?**

ఉపాధ్యాయ వృత్తిలో ఉండి వివిధ రకాల వ్యాపారాలను కొనసాగిస్తూ మరి కొందరు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి భూదందాలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారం చీటిల పేరుతో నమ్ముకున్న బాధితులకు కుచ్చుటోపి పెడుతున్నారు. మా వృత్తి ప్రవర్తనలోనే ఉపాధ్యాయులం మేము చేసేటివని అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమ వ్యాపారాలను కొనసాగించిన మా వృత్తిలో బాగంగా మాపై అక్రమ కేసులు ఉన్న మమ్మల్నను ప్రశ్నించే వారు ఎవరంటూ కొందరు ఉపాధ్యాయులు దీమ వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలో మరో ఉపాధ్యాయుడు చీటిలు వేసిన వారికి అతి త్వరలోనే పెద్దషాకింగ్ ఇవ్వనున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి వారిని గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారులు చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# బోరుబావిలో.. భారీ పేలుడు..!

## - పేలుడుతో రైతులకు తీవ్రగాయాలు





**ఆదోని, జనవరి 2, ప్రభాతవార్త** బోరు బావి నుంచి భారీ పేలుడు సంభవించి ముగ్గురు రైతులకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండలంలోని చిన్న పెండేకల్లు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. చిన్న పెండేకల్ గ్రామానికి చెందిన చంద్ర పొలంలో నెల క్రితం కొత్త బోరు బావి వేయించడం జరిగింది. గురువారం చంద్ర,పుష్పావతి, జయరాం వారి పొలంలో బోరుబావికి పైపులు దింపుతుండగా పైపులకు రాయి అడ్డగించినట్టు ఉండడంతో షేక్ చేసే సమయంలోనే భారీ పేలుడు సంభవించి,భూమిలో నుంచి మట్టి,రాళ్లు పేలి ఆ ముగ్గురు రైతుల ముఖాలకు తీవ్ర గాయాలు సంభవించాయి. ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు గమనించి చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ తీవ్ర గాయాలు అయినందున మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేసినట్లు క్షతగాత్రుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో ఎప్పుడు కూడా చూడలేదు,వినలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం అందజేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



**నందికొట్కూరుటౌన్, జనవరి 2, ప్రభాతవార్త :** ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును సమగ్ర అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్‌మిశ్రాకు గురువారం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు విజ్జి మాదిగ అధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. 30 సంవత్సరాల నిజాయితీ గల ఉద్యమ చరిత్రలో అంతిమ విజయం మాదిగలదేనని, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ఉప కులాల కోసం అలుపెరగడని పోరాటం చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్న అన్ని కులాలలకు సామాజిక న్యాయం కోసం వికలాంగుల హక్కుల కోసం, ఆరోగ్యశ్రీ రావడానికి కారణమైనటువంటి ఒక మాదిగ జాతి అత్మగౌరవం పోరాటంలో హక్కులు సాధించుకునే దిశగా మద్దతు ఇచ్చిన వివిధ పార్టీలు, ప్రసాజంఘాలు, కులసంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డు రేసులో.. యువనాయకుడు కొమ్ము రాజు

- వీరభద్ర గౌడ్ గెలుపు కోసం అహర్నిశలు పార్టీ బలోపేతం కోసం కష్టపడుతున్న యువనాయకుడు
- యువ నాయకుడికి మద్దతు తెలుపుతున్న ఆలూరు టీడీపీ సీనియర్ నాయకులు
- గత ముప్పై ఏళ్ల నుండి నా కుటుంబం పార్టీకి ఎంతో సేవ చేశాం
- పార్టీ అధిష్ఠానం నా సేవలను గుర్తించి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఇవ్వాలి




ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ రేసులో కొమ్ము రాజు ఉన్నారంటూ ఆలూరులో జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట ప్రభుత్వం మార్కెట్‌యార్డు అభివృద్ధికి రెండేళ్ల కాలపరిమితితో మార్కెట్‌యార్డు కమిటీని ఏర్పాటు చేసేందుకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకటించింది. ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఈసారి ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో ఆలూరులో ఆశావాహులు సంఖ్య పెరిగిపోయింది. అయితే ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ విద్యావంతుడైన బి.కామ్.ఎల్.ఎల్.బి చదువుతోపాటు అంతో ఇంతో రైతు కుటుంబం నుంచి వచ్చిన యువ నాయకుడు కొమ్ము రాజు పై మొగ్గు చూపుతున్నట్లు అలాగే పార్టీ అధిష్ఠానం కూడా పార్టీ పదవుల్లో యువకులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కొమ్ము రాజుకు మెండుగా అవకాశాలు ఉన్నాయంటూ ఆలూరులో జోరుగా ప్రచారం సాగుతోంది.

**ఆలూరు రూరల్, జనవరి2, ప్రభాతవార్త:** తన అన్న గతంలో ఎంపిపి పదవి కోసం పోటీచేసి ఓడిపోయి ఆర్థికంగా నష్టపోవడంతో మరియు తన కుటుంబానికి సర్పంచ్‌గా అవకాశం వచ్చినా పార్టీ సీనియర్ నాయకుల ఆదేశాలతో సర్పంచ్ పదవి కూడా త్యాగంచేశామన్నారు. అలాగే 2019 వైసీపీ ప్రభుత్వంలో ఆలూరులో మంత్రి అనుచరులు, అధికారులతో కలిసి ఇబ్బందులకు గురిచేశారని అలాగే నన్ను ఎంతో మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని, కేసులు ఎదుర్కొని పార్టీ బలోపేతం కోసం ఎంతో కష్టపడ్డానని ఆయన గుర్తు చేశారు. అలాగే యువనాయకుడు, ఇన్‌చార్జ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ కూడా ఈ యువనాయకుడి వైపే మొగ్గు చూపుతున్నట్లు ఆలూరులో జోరుగా ప్రచారం సాగుతోంది. అలాగే నియోజకవర్గంలోని టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి పార్టీ నాయకులు ఈ యువనాయకుడి వైపే ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. అలాగే ఈ యువనాయకుడు పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ అలాగే పెద్దలను గౌరవిస్తూ ఆలూరు కేంద్రంలోనే ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అయితే పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## మరమ్మత్తులకు గురైన వన్ ఆర్ తూము పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా



**వెలుగోడు, జనవరి 2, ప్రభాతవార్త:** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో భాగమైన వన్ ఆర్ తూము మరమ్మత్తులకు గురై సాగునీటి విడుదలకు అంతరాయం కలుగుతుందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన గురువారం జలవనరులశాఖ వారితో కలిసి వన్ ఆర్ తూమును పరిశీలించారు. గత రెండు మూడు రోజుల నుండి వన్ ఆర్ తూము తమ సిబ్బంది చేస్తున్నారని త్వరలోనే మరమ్మత్తులు పూర్తిచేస్తామని తెలుగుగంగ అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా వీలైనంత త్వరలో తమ మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించాలని గంగ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు బి రామలింగారెడ్డి, ఎల్లాల కృష్ణుడు, ఎం శంకర్‌రెడ్డి, ముల్లా అబ్దుల్ కలాం, మద్దెల శంకర్‌రెడ్డి, ఖలీల్ ఖాన్, మోమిన్ రసూల్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తా..



**కర్నూలు హాస్పిటల్, జనవరి 2, ప్రభాతవార్త:** వైద్య ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ డిప్యూటి కలెక్టర్ పి సింధు పేర్కొన్నారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిప్యూటి కలెక్టర్ పి సింధు సుబ్రమణ్యంలు కేక్‌ను కట్‌చేసి క్యాలెడర్‌ను అవిష్కరించారు.. వైద్య ఉద్యోగులకు, యూనియన్ నాయకులకు, సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డిప్యూటి కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల సమస్యలు తన వద్దకు వస్తే పరిష్కరిస్తానని తెలిపారు. అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఏడాది నూతనం సంవత్సరం యూనియన్ అధ్వర్యంలో కేక్ కట్‌చేయించడం జరుగుతుందని ఈసంవత్సరం కూడ మీ చేతుల కేక్ చేయడం నాకు చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ ఖాజామొద్దీన్, ట్రెజరర్ సురేష్, యూనియన్ నాయకులు హరిచంద్రనాయుడు, పరుశురాముడు, ఉరుకుందయ్య, మల్లికార్జున రాముడు,నరసింహులు,శశిరెడ్డి,రమేష్, రాజు, సుందర్ రాజు, సుశీలమ్మ, సుగుణమ్మ, భాగ్యమ్మ, గీతా, కళ్యాణి, జయలక్ష్మీ, సావిత్రి, మంగమ్మ యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు



**కర్నూలు హాస్పిటల్, జనవరి 2, ప్రభాతవార్త:** అసిస్టెంట్ కమిషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కర్నూలు వారి అదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె చంద్రహాస్ మరియు సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది కర్నూలు టౌన్ బంగారుపేట నందు నాటుసారా స్థావరాలపై దాడులు జరిపి నాటుసారా తయారికి సిద్దంగా ఉన్న 2500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. బంగారుపేటకు చెందిన శోభ వద్ద 15 లీటర్ల నాటుసారాను, నీలిశికారి రాజమ్మ వద్ద 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు కర్నూలు ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ నవీన్ బాబు, మధుసూదన్‌రెడ్డి, ఇంద్రకిరణ్ తేజలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన టీడీపీ ఇన్‌చార్జి

- టీడీపీ హయాంలోనే అభివృద్ధికి పెద్దపీట
- టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య

**కౌతాళం, జనవరి02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కోసం గురువారం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు మెరుగైన విద్య, నైపుణ్యం గల చదువు అభ్యసించాలని, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేదిశగా ముందడుగు వేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకే అందించడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. వచ్చే ఐదేళ్లలో గ్రామాలు అన్నివిధాలా అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సాయిబాబా, అడివప్పగౌడ్, వెంకటపతిరాజు, టిప్పుసుల్తాన్, నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యరాజు, సౌద్రి బసవరాజు, గ్రామ సర్పంచ్ పాల్ దినకర్, పొంతాల హెచ్ఎం ఇమ్మానువల్, హాల్వి సిద్ధప్ప, రామలింగ, నీలకంఠరెడ్డి, కురువ వీరేష్, ఎంపీడీఓ సుబ్బరాజు, ఏఈ శివశంకర్, యోగేశ్వర్‌రెడ్డి, మాధవశంకర్, యువ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, డా.రాజానంద, చంద్రన్న, పాఠశాల చైర్మన్ లింగేష్, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్, జనసేన నాయకులు రామాంజనేయులు, లక్కే గోవిందు, శివ చూడి, గిరి, మూకన్న, మహాదేవ, వీరేష్, పక్కిరయ్య, బసవరాజు, ఈరన్న, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్సి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- రాజీవ్ రంజన్ మిశ్రా కమిటీకి కోరిన ముత్యాల గాదిలింగ



**చిప్పగిరి, జనవరి 2, ప్రభాతవార్త** ఎస్సి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల గాదిలింగ కోరారు. గురువారం కర్నూలుకు వచ్చిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి షెడ్యూల్డ్ ఉప-కులాల వర్గీకరణపై నివేదిక అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిప్పగిరిలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్-షెడ్యూల్డ్ ఉపకులాల వర్గీకరణ న్యాయమైనదన్నారు. రాష్ట్రంలో ఉండే షెడ్యూల్డ్ ఉప-కులాలలో ఒకవర్గమే అభివృద్ధి పథంలో ప్రయాణించకుండ అన్ని ఉపకులాల వారికి సమన్యాయం జరగాలన్నారు. సామాజిక,విద్య,రాజకీయ,ఉద్యోగపరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. కావున జనాభా ప్రతిపాదికన ఉపకులాల ఏబిసిడిగా వర్గీకరణ చేపట్టాలని విన్నవించారు. జనాభాగణన ఆధారంగా వర్గీకరణ తెలుగు రాష్ట్రాలలో మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ ఆద్వర్యంలో వర్గీకరణ సాధించి తీరుతామన్నారు.

## డిఐజికి నూతన సంవత్సర శుబాకాంక్షలు తెలిపిన యస్పి,అదనపు యస్పిలు



**నంద్యాల, జనవరి 2, ప్రబాతవార్తప్రతినిధి** కర్నూలు రేంజి డిఐజికి నంద్యాల, యస్పి, అదనపు యస్పిలు గురువారము ఉదయం నూతన సంవత్సన శుబా కాంక్షలు తెలిపారు. నంద్యాల యస్పి అదిరాజ సింగ్ రాణా, అదనపు యస్పి యుంగధర్‌బాబులు గురువారం ఉదయం కర్నూలు రేంజీ డిఐజి కోయ ప్రవీణ్ (ఐపియస్) 2025 నూతన సంవత్సర శుబాకాంక్షలు తెలిపారు. అయనకు మెమోంటో ఇచ్చిన శుబాకాంక్షలు తెలిపారు.

## ఎంపి నాగరాజు,ఎమ్మెల్యే శ్యాంబాబులు సుడిగాలి పర్యటన



**మద్దికెర, జనవరి 2, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మద్దికెరలో కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబులు గురువారం సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా జల్‌జీవన్ వాటర్ ట్యాంక్,హరిజన కాలనీలో సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం గ్రామంలోని అభిమానుల స్వగృహంలోకి ప్రవేశించి వారి సమస్యలు తెలుసుకున్నారు. కూరగాయల మార్కెట్,ఎన్‌టిఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం ఇచ్చి కట్టిస్తామన్నారు. కరోనా సమయంలో నుండి ఇక్కడ కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగడం లేదని వాటి ఆపుదలకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు సుహాసిని,ఎంపిపి అనిత యాదవ్,మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వరరెడ్డి,గూడూరు ధనుంజయుడు,పురుషోత్తం చౌదరి,రాజన్న యాదవ్,జనసేన పత్తికొండ ఇంచార్జ రాజశేఖర్,పారా రాఘవేంద్ర,తెదేపా నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళా విద్యార్థులకు రక్షణ కరువు..

: వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 02 ప్రభాతవార్త:** బనవాసి గురుకుల కళాశాలలో జరిగిన సంఘటన నన్ను ఎంతగానో బాధించిందని కళాశాలలో పురుష లెక్చర్లను తొలగించి వెంటనే మహిళా లెక్చర్లను నియమించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక గురువారం ఓ ప్రకటన ద్వారా తెలియచేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని బనవాసి దగ్గర ఉన్న గురుకుల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని అదే కాళాశాలలో ఉన్న లైబ్రేరియన్ మద్దిలేటి లైంగిక వేధింపులు చేశాడని విద్యార్థినీ చెప్పడం చాలి బాధాకరమన్నారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ ప్రత్యేక దృష్టి పెట్టామన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరి దీనికి ఎటువంటి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నిన్నటి నుండి మీడియాలో, పేపర్లలో కథనాలు వస్తున్నా, ఇంతవరకు అధికారులు కళాశాల వైపు కన్నెత్తి చూడకుండా ఉండడం కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ ఏలా ఉందో ఈ ఘటనతో అర్థమవుతుందన్నారు. గురుకులలో చదువుతున్న మహిళా విద్యార్థునీలకు రక్షణ కరువు కావడంతో విద్యార్థులందరూ రోడ్డెక్కిన దుస్థితి కూటమి ప్రభుత్వంలో చోటుచేసుకుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలో లైంగిక వేధింపులకు పాల్పడుతున్న లెక్చులర్ పై చర్యలు తీసుకొని, అక్కడ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వైసిపి పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బుట్టా రేణుక హెచ్చరించారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**ఆదోని, జనవరి 2, ప్రభాతవార్త** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్బంగా గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయపు పరిపాలనాధికారి వసుంధర, అధికారులు,సిబ్బంది సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిఐజిని కలిసిన మంత్రాలయం సిఐ



**మంత్రాలయం, జనవరి 2, ప్రభాతవార్త:** కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్‌ను మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. కర్నూలులోని డిఐజి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మిగనూరు డిఎస్‌పి ఉపేంద్రబాబుతో కలిసి శాంతిభద్రతలపై ప్రత్యేకంగా చర్చించారు.శాంతి భద్రతలు అదుపులో ఉండేలా పోలీసులు విధులు నిర్వహించాలని డిఐజి కోరారు.

# ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ రేసులో.. మాండ్ల మల్లికార్జున

: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఎవరికి వరించేను
: పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసిన వాల్మికి సామాజిక వర్గ నాయకుడు



**ఆత్మకూరు, జనవరి02, ప్రభాతవార్త:** ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ నామినేటెడ్ పదవులో పార్టీ కోసం పనిచేసే నాయకులకు అవకాశం దక్కనుందా అనే విషయం హాట్‌టాపిక్‌గా మారింది. పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసే వాల్మికి సామాజిక వర్గానికి చెందిన మాండ్ల మల్లికార్జున నాయుడుకు ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ అవకాశం దక్కనుందా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఎవరికి వరించను. ప్రస్తుతం జిల్లాలో చైర్మన్‌ల నియామకాలకు గజిట్ విడుదల అయిన్నప్పటికి ఆయా పదవులో మార్కెట్‌యార్డు చైర్మన్ అవకాశం కొందరి సీనియర్ నాయకులకు వరించనుంది. ఇదే తరహాలోనే ఆత్మకూరు ప్రాంతంలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలకు చెందిన సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులో డైరెక్టరులుగా అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గంలోని పలు మండలలో ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి, డైరెక్టరుల పదవి కోసం ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. అతి త్వరలోనే ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్, డైరెక్టరులతో నూతన కమిటి పాలక వర్గం ఏర్పడనుంది.

